# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 13 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 25 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




## ప్రపంచానికి మోడల్‌గా
# తెలంగాణను చూపుతాం

భారత్ సమ్మిట్2025' నిర్వహణపై
మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి సదస్సులో
ప్రత్యేకంగా వివరిస్తామని వెల్లడి
మంత్రి ఉత్తమ్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్
తదితరులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం): తెలంగాణను ప్రపంచానికి ఒక మోడల్‌గా చూపేందుకు రెండు రోజుల భారత్ సమ్మిట్–2025 అంతర్జాతీయ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఓ గొప్ప కార్యక్రమంగా నిర్వహించ నుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా శుక్ర, శనివారాల్లో సదస్సును నిర్వహించనున్న నేపథ్యంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి భట్టి గురువారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలైన అహింస, సత్యం, న్యాయం, ప్రజాస్వామ్యం వంటి అంశాలపై చర్చించేందుకు సుమారు 100 దేశాలకు చెందిన ప్రభుత్వాధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలు, థింక్ ట్యాంకర్స్ మొత్తంగా 450 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్న ..మిగతా 2లో

## ఉగ్రవాదులు భారీ మూల్యం
# చెల్లించుకోవాల్సిందే

### ఎక్కడ నక్కినా వెతికి శిక్షిస్తాం

వారికి మద్దతు ఇస్తున్న వారిని
సైతం వదలబోం
కలలో కూడా ఊహించని
విధంగా శిక్ష వేస్తాం
బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ
ఘాటు హెచ్చరిక



పట్నా, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం): ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. ఇది భారతీయ ఆత్మపై జరిగిన దాడి అని ప్రధాని అభివర్ణించారు. ఇందుకు వారు భారీ మూల్యం చెల్లిచుకోక తప్పదన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటు–చేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. వారు భారత్ ఆత్మపై దాడి చేసే దుస్సాహసం చేశారు. ప్రపంచానికి మేము చెప్పేది ..మిగతా 2లో



## ధరణితో రైతులకు తీవ్ర నష్టం

భూభారతితో పారదర్శక విధానం
దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం
అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం

హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం): గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ..మిగతా 2లో

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం



గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం
ఉద్యమ కలను సాకారం చేసిన కెసిఆర్
ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం): తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు–న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు–గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు– దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర ..మిగతా 2లో



## రెండు మూడు వారాల్లో
# కాళేశ్వరం నివేదిక

### సిద్ధంచేస్తున్న చంద్రఘోష్

హైదరాబాద్, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం): కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్టు రెండు మూడు వారాల్లో పూర్తి కానుంది. ప్రస్తుతం కమిషన్ విజిలెన్స్ రిపోర్టును స్టడీ చేస్తోంది. ఇప్పటి వరకు వివిధ కోణాల్లో ఇంజినీర్లను, నిర్మాణ సంస్థలను ప్రశ్నించి వారి వద్ద నుంచి అఫిడవిట్లను స్వీకరించిన కమిషన్ త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు–అప్పటి మంత్రులు హరీశ్ రావు, ఈటల ను ప్రశ్నించే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్రమాలపై విచారణ కోసం గత ఏడాది మార్చి 12న జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు– చేసింది. వివిధ కారణాలతో విచారణ ఆలస్యం అవుతుండటంతో ఇప్పటికే పలుసార్లు కమిషన్ గడవును పొడిగించగా ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. ఈనేపథ్యంలో మరోసారి ప్రభుత్వం కమిషన్ గడవు పొడిగించనున్నట్లు–సమాచారం. అయితే ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. కమిషన్ తుది దశ విచారణను ఇవాళ ప్రారంభించింది. ఇప్పటికే అధికారులు, నిర్మాణ సంస్థలు, నిపుణులను ప్రశ్నించిన కమిషన్ దాని ఆధారంగా 400 పేజీల నివేదికను సిద్ధం చేసినట్లు–తెలిసింది. దాదాపు 90 శాతం రిపోర్టు పూర్తిచేసిన కమిషన్ ఎన్‌డీఎస్ఏ ఫైనల్ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్నట్లు– సమాచారం. ఈ మేరకు తది నివేదిక కోసం ఎన్డీఎస్ఏకు మరోసారి లేఖ రాసింది. ఆ నివేదిక మరో మూడు వారాల్లో వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఫైనల్ రిపోర్టును అందజేయనుంది.

## భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ
# కీలక పరిణామం

### సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను టెస్ట్ చేసిన భారత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం): భారత్–పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. నౌకదళం పూర్తిగా అప్రమత్తతతో ఉంది. తాజాగా గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలి సారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు–వెల్లడించింది. సముద్ర ..మిగతా 2లో





## ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా
# ఏరిపారేయాలి

### మధుసూధనరావు కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఓదార్పు

నెల్లూరు ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం): ఉగ్రవాదుల ఏరివేతలో కనికరం ఉండరాదని, వారిని క్షమించరాదని డిప్యూటి ఎం పవన్ కళ్యాణ్ అన్నారు. వారికి మతం, మానవత్వంవ లేదన్నారు. జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ–సీఎం పవన్ కళ్యాణ్ నివాళు లర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్ నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆపై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు ..మిగతా 2లో

## కేంద్రానికి అఖిలపక్షం
# సంపూర్ణ మద్దతు

భవిష్యత్తులో మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలి
హాజరైన రాహుల్ గాంధీ, అసదుద్దీన్ ఓవైసీ

2



## రాజీవ్ యువ వికాసం పథకంపై అధికారులతో ఎమ్మెల్యే నాగరాజు సమీక్ష సమావేశం

వరంగల్ ,ఏప్రిల్ 24 ( ప్రభాత ఉదయం బ్యూరో): రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణం అమలు చేయడానికి హన్మకొండ లోని ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ లో వర్ధన్నపేట నియోజక వర్గ పరిధి లోని వరంగల్, హన్మకొండ జిల్లాల కు చెందిన వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు బ్యాంకర్ లతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో నగర మేయర్ గుండు సుధారాణి , వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమం లో బల్దియా అదనపు కమిషనర్ జోనా ఎస్.సి సంక్షేమ శాఖ అధికారి సురేష్, బి.సి సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఎల్డిఎం రాజు, బల్దియా డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, ప్రసన్న, రాణి, రాజేశ్వర్, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్, ఎంపీడీవోలు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

### వరంగల్ నగరంలో కాజీపేట బాపూజీ నగర్ చౌరస్తాలో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన బి ఆర్ఎస్ నాయకులు

వరంగల్, ఏప్రిల్ 24 ( ప్రభావత ఉదయం బ్యూరో) తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వరంగల్ కు విచ్చేసిన సందర్భంగా కాజీపేట బాపూజీ నగర్ చౌరస్తాలో తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ ,ఎమ్మెల్సీ కవిత కు ఘన స్వాగతం పలికి, బాణాసంచా పేల్చి పూలమాలతో సత్కరించి 100 కార్ల కాన్వాయ్ తో భద్రకాళి దేవాలయానికి చేరుకోవడం జరిగింది. వరంగల్లో ప్రసిద్ధి చెందిన శ్రీ భద్రకాళి అమ్మవారిని ఎమ్మెల్సీ కవిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ వరంగల్ లో ఈనెల 27న నిర్వహించనున్న బి ఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు ,కార్పొరేటర్ సోదా కిరణ్ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకకారాజ్, దువ్వ నరేష్, మైలారం శంకర్, విజయ్ కుమార్ ,కోండ్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## పాహేల్గం దాడికి నిరసనగా ముస్లింల ర్యాలీ

కొత్తకోట, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా ముస్లింలు మదీనా మసీద్ నుండి పట్టణ చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు మాట్లాడుతూ ఈ లాంటి ఉగ్రముఖలకు తగిన గుణపాఠం చెప్పాలని, ఉగ్రవాదులను అంథమోందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు యువకులు పాల్గొన్నారు.

## ధరణితో రైతులకు తీవ్ర నష్టం

మొదటి పేజీ తరువాయి...


ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.


# తప్పని తెలిసినా తప్పుడు పనులు చేస్తున్నారా

### తప్పుడు పత్రాలతో పట్టా మార్పుకు కోటి రూపాయల ఒప్పందం
### తప్పని తెలిసినా పట్టాలు మార్చేందుకు ఓ రెవెన్యూ అధికారి విశ్వ ప్రయత్నం
### నిద్రావస్థలో అధికార యంత్రాంగం



చెన్నూరు, ఏప్రిల్ 24. (ప్రభాత ఉదయం) : తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రం, తప్పుడు కుటుంబ సభ్యుల నిర్ధారణ ధ్రువీకరణ పత్రాలను వినియోగించి చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో పలువురు రెవెన్యూ అధికారులు తప్పుడు పనులు నిర్వహిస్తున్నట్లుగా ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 56ఎకరాల మండలంలోని ఆస్నాద్ గ్రామ శివారులో గల భూములను ఓ అనామకుడి పేరున మార్చేందుకు గానూ చెన్నూరు పట్టణానికి చెందిన ఓ దస్తావేజులేఖరి, ఎమ్మెల్యే అనుచరుడైన ఓ కాంగ్రెస్ నేతలతో కలిసి చెన్నూరు రెవెన్యూ అధికారులతో కోటి రూపాయల ఒప్పందం కుదుర్చుకుని భారీ కుంభకోనానికి తెర లేపుతున్నారు. 75ఏళ్ల నాటి మహ్మద్ మూసా, రహీం అనే ఇద్దరు నావాబులు ఉమ్మడి పట్టాదారులగా 56ఎకరాల భూమి కలిగి ఉండగా, వారి పేరున గల భూములను పక్కా ప్రణాళికలతో ఛేజిక్కించుకునే ప్రయత్నంగా, వారిరువురిని తండ్రీ, కొడుకులుగా పేర్కొంటూ చెన్నూరు మున్సిపల్ కార్యాలయం నుండి తప్పుడు ధ్రువీకరణ పత్రం పొందడమే కాకుండా ఓ అనామకుడిని వారి వారసునిగా పేర్కొంటూ నిర్మల్ జిల్లా కేంద్రం నుండి ఓ కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం సృష్టించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఓ కీలక రెవెన్యూ అధికారి సైతం అక్రమార్కులకు సహకరిస్తుండగా, తప్పుడు పద్ధతిలో పట్టాలు మార్చి అట్టి భూములను సాగు చేసుకుంటున్న అమాయక రైతుల వద్ద కోట్లలో వసూళ్లు చేసినట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇట్టి విషయమై స్థానిక తహసీల్దార్ మల్లిఖార్జున్ ను వివరణ కోరగా, మహ్మద్ మూసా, రహీం అనే ఇరువురు వ్యక్తుల పేరున 75ఏళ్లుగా ఆస్నాద్ శివారులో భూములు ఉన్నట్లు రికార్డులు నమోదు చేసి ఉండగా, ఇటీవలే అట్టి భూములు మూసా పేరున మార్చబడినా అందుకు సంబందించిన పత్రాలు కార్యాలయంలో లేవని, కొద్ది రోజుల క్రితం జావీద్ అనే వ్యక్తి మూసా అతని తండ్రిగా పేర్కొంటూ మరణ ధ్రువీకరణ పత్రంతో అట్టి భూములకు అతడే వారసుడుగా తెలిపే కొన్ని




ధ్రువీకరణ పత్రాల ద్వారా విచారణ చేపట్టి పట్టాలు మారుస్తున్నట్లు తహసీల్దార్ మల్లికార్జున్ తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

కొత్తకోట, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం) వరి ధాన్యం కేంద్రానికి వచ్చిన వెంటనే వాటి వివరాలు రిజిస్టరులో నమోదు చేసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఆదేశించారు. గురువారం కొత్తకోట మండలం పాలెం గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో టెంట్, వడ్లు తూర్పు పట్టే ఫ్యాన్ లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే టెంట్ వేయించాలని, తాలు తొలగించేందుకు ఫ్యాన్ పెట్టించి ఉపయోగించాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో వచ్చిన వడ్లు తేమ శాతం, నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు. సెంటర్ ఇంచార్జిని వచ్చిన వడ్లు సన్న రకమా లేక దొడ్డు రకమా అనేది శాస్త్రీయంగా ఎలా నిర్ధారిస్తావు క్యాలీపర్ మీటర్ ద్వారా చూపించమని అడిగారు. సెంటర్ ఇంచార్జి క్యాలీపర్ మిషన్ ఎలా ఉపయోగించాలి, అందులో ప్రామాణిక విలువలు ఏంటి అనేది చెప్పకపోవడంతో వెంటనే సెంటర్ ఇంచార్జిని మార్చాలని ఆదేశించారు.అదేవిధంగా ప్రతి సెంటర్లో శిక్షణ పొందిన వారిని మాత్రమే సెంటర్ ఇంచార్జిగా నియమించాలని అధికారులకు చెప్పారు. వడ్లలో తాలు, గడ్డి అధికంగా కనిపించడంతో పెడస్టల్



ఫ్యాన్, పాడి క్లీనర్ ద్వారా శుభ్రం చేసి కొనుగోలు చేయాలని సెంటర్ ఇంచార్జీలను. దొడ్డు రకం, సన్న రకం, కొనుగోలు కేంద్రాలు వేరు వేరు గా నిర్వహించాలని, శిక్షణ పొందిన వారే సెంటర్ ఇంచార్జిగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కేంద్రానికి అఖిలపక్షం సంపూర్ణ మద్దతు

**న్యూఢిల్లీ, మహానగర్:** ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు.

## పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

మొదటి పేజీ తరువాయి...

సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరిలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు– మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ–ఆర్ నేటి దుస్థితిని వివరించారు.
చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## ప్రపంచానికి మోడల్‌గా తెలంగాణను చూపుతాం

మొదటి పేజీ తరువాయి...

యుద్ధం కొనసాగుతున్న వేళ భారత్ ఎటువైపు మొగ్గు చూపకుండా అలీన విధానాన్ని ఎంచుకొని ముందుకెళ్లిందని భట్టి గుర్తుచేశారు. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీగా కాంగ్రెస్ నిలబడిందని.. అలీన విధానాన్ని నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ముందుకు తీసుకువెళ్లాయని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ దేశాల ప్రతినిధులను వివిధ అంశాలపై చర్చించేందుకు ఆహ్వానించిందని వివరించారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర అభివృద్ధి, వనరులు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించేందుకు ప్రత్యేక స్లాట్ కేటాయించామని తెలిపారు.

## ఉగ్రవాదులు భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

ఒక్కటే.. ఉగ్రవాదులను, వారికి సాయమందించిన వారందరికీ గుర్తించి శిక్షిస్తాము. భూమి అంచుల వరకూ వారిని వెంటాడి పట్టుకుంటాము. ఉగ్రవాదంతో భారత్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయలేరని మోదీ నిప్పులు చెరిగారు. పహెల్గామ్‌లోని బైసారంలో పర్యటనకు వచ్చిన టూరిస్టులను మంగళవారం నాడు ఉగ్రవాదులు కిరాతకంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది మృతి చెందారు. ఈ దాడి కుట్రదారు పాక్‌పై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

## ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయాలి

మొదటి పేజీ తరువాయి...

పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళు లర్పించారన్నారు. ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేక పోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది, ఎలా జరిగిందో చెప్పారన్నారు. వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే నిర్దాక్షిణ్యంగా ఏరేయాలి, మనకి కనికరం ఎక్కువైపోయింది అని అన్నారు. తాను మాట్లాడలేక పోతున్నానని. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు.

## భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి...

మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీస్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు. ఐఎన్ఎస్ సూరత్, వివిధ రకాల మిలటరీ ప్లాట్‌ఫామ్‌లతో కలిసి లక్ష్యాన్ని ట్రాక్ చేస్తూ ధ్వంసం చేసింది. ఇక టార్గెట్‌పైకి మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ ను వినియోగించారు. పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో తాము ఉపరితలంపై నుంచి ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణి పరీక్షలు నిర్వహిస్తామంటూ పాక్ మిలటరీ నోటమ్ విడుదల చేసింది. ఈ పరీక్షలు 24, 25 తేదీల్లో చేపడతామని వెల్లడించింది.

## ఎమ్మెల్యేను డబ్బులకు బెదిరించాడని

# ఓ చానల్ రిపోర్టర్ అరెస్ట్, విడుదల

బుద్వేల్, ఏప్రిల్ 24. (ప్రభాత ఉదయం) : జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తనను బెదిరిం చి డబ్బులు డిమాండ్ చేసాడని ఇచ్చిన ఫిర్యాదుతో ప్రజా వాయిస్ న్యూస్ చానల్ లో జర్నలిస్టుగా పనిచేస్తున్నానని చెప్పుకున్న మేనమ్ శ్యామ్ ను బుధవారం రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేసి గురువారం రాజేంద్రనగర్ కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి ఈ కేసులో మీరే బెయిల్ ఇవ్వవచ్చని సూచించడంతో 41 సీఆర్ పీ క్రింద నోటీసులు ఇచ్చి విడిచి పెట్టారు.

**తోట లక్ష్మీకాంతరావు ఫిర్యాదు మేరకు వివరాలు ఈ విదంగా ఉన్నాయి.....**

హైదరాబాద్ సన్ సిటీ మాపెల్ టవర్స్ ఎంపీ4లో జుక్కల్ ఎమ్మెల్యేగా ఉన్న తోట లక్ష్మీకాంతరావు నివాసం ఉం టారు. ఈ నెల 15న ఆయనకు కు మేనం శ్యామ్ అనే వ్యక్తి 9866001612 నెంబర్ సెల్ ఫోన్ తో ఫోన్ చేసి నేను ప్రజా వాయిస్ న్యూస్ చానల్ లో జర్నలిస్టుగా పనిచేస్తున్నానని పరిచయ చేసుకున్నాడు. మీకు సంబంధించిన ఒక వీడియే నా దగ్గర ఉందని, నీరుపా అనిల్ కుమార్ దదానియా మాకు ఆ సమాచారం ఇచ్చారని, ఆమె ఇంటర్వ్యూ కూడా ఇచ్చిందని చెప్పారు అది బయట పెడితే మీకు ఇబ్బందిగా ఉంటుందని డబ్బులు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ కు పాల్పడ్డాడు. అదే రోజు సాయంత్రం 7:30 గంటలకు హైదర్ గూడ లోని ఎమ్మెల్యే క్వార్టర్ లోకి మేనం శ్యామ్ కొందరు అనుచరులతో వచ్చి తనతో సమావేశమై మీకు సంబంధించిన సున్నితమైన సమాచారం తన వద్ద వీడియో రూపంలో ఉందని, నీరుప అనిల్ కుమార్ దదానిక తనకు ఇచ్చిందన్నారు. ఈ సున్నితమైన వీడియో ను పబ్లిష్ చేస్తే మీకు వ్యక్తిగతంగా, రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నాడు. ఈ వీడియో సోషల్ మీడియా లో పెడితే మీకు చాలా ఇబ్బంది ఉంటుందన్నారు. రూ. 5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. లేకుం టే సోషల్ మీడియా లో నిరుప తో ఉన్న వీడియోను పోస్ట్ చేస్తానని బెదిరించాడు. దానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సమాదానమిస్తు తాను అలాంటి వ్యక్తిని కాదని, పరువు గల కుటుంబం మాదని చెప్పి ఇక్కడినుంచి వెళ్లిపోవాలని మేనం శ్యామ్ కు తెలిపాడు. ఈ నెల 21న మేనం శ్యామ్ తన సన్నిహితుడుగా ఉన్న నరేశ్ నాయుడు మొబైల్ నెంబర్ 8919645696 కు కొన్ని తప్పుడు స్క్రీన్షాట్ లు పంపాడని వాపోయారు. నీరుప ఇంటర్వ్యూ ను సోషల్ మీడియా లో పెడితే మీ ప్రతిష్ఠ కు బంగం కలుగుతుందని చెప్పి ఫోన్ చేశాడన్నారు. ఈ బ్లాక్ మెయిల్ లో నీరుప అనిల్ కుమార్ దదానియ తో పాటు మేనం శ్యామ్ లు ఉన్నారన్నారు. దీంతో



విలేకరులతో మాట్లాడుతున్న మేనం శ్యామ్

ఈ నెల 22న తోట లక్ష్మీకాంతరావు రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో బుధవారం మేనం శ్యామ్ ను సురారం క్రిష్ణానగర్ లో అరెస్ట్ చేసారు. ఆయనను రాజేంద్రనగర్ కోర్టులో హజరు పరచగా న్యాయమూర్తి పోలీస్ స్టేషన్ లో బెయిల్ ఇవ్వవచ్చని సూచించడంతో 41 సీఆర్ పీ క్రింద నోటీసులు ఇచ్చి వదిలిపెట్టారు.

**నేను డబ్బులు అడగలేదు : మేనం శ్యామ్ :**

ఒక మహిళ వచ్చి నన్ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మోసం చేశాడని తెలిపింది. నాకు ఆయనకు ఒక బాబు పుట్టాడని చెప్పింది. దీంతో నేను లక్ష్మీకాంతరావు కు ఫోన్ చేసి ఆ మహిళతో సమాదాన పడాలని సూచించాను. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే క్వార్టర్స్ కు వెళ్లి ఒక సోదరునిగా చెప్పాను. ఒక ఎమ్మెల్యేగా గెలవాలంటే ఎంత కష్టం ఉంటుందని, ఆ మహిళతో సమాదాన పడమని చెప్పితే నేను రూ. 5 కోట్లు అడిగానని, ఎస్సీ ఎస్టీ అని మాట్లాడానని, తనపై కేసు పెట్టారు. దానికి ఎలాంటి రుజువులు లేవు. ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలను కంట్రోల్ చేయాలని లేదంటే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని మీడియా తో మాట్లాడుతు తెలిపాడు. పోలీసులు అక్రమ కేసులు పెట్టినా, కోర్టు రిమాండ్ రిటర్న్ అని పంపిం చేసిందన్నారు. భగ భగ మండే సూర్యుని సాక్షిగా ఎరుపెక్కిన ఎర్ర జెండ సాక్షిగా ఒకప్పుడు తు పాకి పట్టిన నక్సలైట్లు ఉ న్నప్పుడే ప్రజా స్వామ్యం బ్రతికున్నట్లుండే.. అదే తుపాకీ నేడు రాజకీయ నాయకుల చేతిలో బంది అయి ప్రజా స్వామ్యాన్ని



విలేకరులతో మాట్లాడుతున్న నీరుప

భయపెడుతుందన్నారు. జర్నలిస్టులు అలర్ట్ గా ఉ ండాలన్నారు.

**తన నుంచి 2012లో తోట లక్ష్మీకాంతరావు కోటి రూపాయలు తీసుకున్నారు : నీరుప**

భూమి ఇప్పిస్తానని 2012లో తోట లక్ష్మీకాంతరావు ప్రస్తుత జుక్కల్ ఎమ్మెల్యే తన వద్ద కోటి రూ పాయలు తీసుకున్నారని, అవి అడుగుతుంటే కేసులు పెడుతున్నారు. తనకు జరిగిన అన్యాయాన్ని మేనం శ్యామ్ అన్నకు చెబితే ఆయన పై కూడా కేసులు పెట్టారన్నారు.

**మేనం శ్యామ్ ను సురారం క్రిష్ణానగర్ లోని ఆయన కార్యాలయంలో అరెస్ట్ చేసిన పోలీసులు :**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు సురారం క్రిష్ణానగర్ లో గల మేనం శ్యామ్ కార్యాలయానికి వెళ్లి బుదవారం ఆయనను అరెస్ట్ చేశారు . అరెస్టు సమయంలో మేనం శ్యామ్ ఉపయోగించిన ల్యాప్ టాప్, డెస్క్ టాప్ లు, మొబైల్ ఫోన్, వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అతనిపై 439/2025, 308(3), 351(3), 352,61(2) ఆర్/డబ్ల్యు 3(5) బీఎన్ఎస్ 3(2)(వా) ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) యాక్ట్ 1989 ప్రకారం కేసులు నమోదు చేసినట్లు రాజేంద్రనగర్ ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో తెలిపారు.



## కర్రిగుట్ట ఎన్కౌంటర్

### ఐదుగురి మృతి

ఛత్తీస్‌గఢ్ ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం) ములుగు జిల్లాలోని తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరో సారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2,500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయ డంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు.





కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్న అంబియేన్స్ ఫోర్ట్ కాలనీ మహిళలు.. ర్యాలీ లో పాల్గొన్న కాలనీ వాసులు

## ఉగ్రదాడిని నిరసిస్తు అంబియెన్స్ ఫోర్ట్ కాలనీ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

బుద్వేల్, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం) : జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తు రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ అంబియెన్స్ ఫోర్డ్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అత్తాపూర్ చౌరస్తాలో కాలనీ వాసులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అత్తాపూర్ నుంచి హైదర్ గూడ వరకు ర్యాలీ నిర్వహించి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. ఉగ్రదాడిలో మరణించిన 28మంది పర్యాటకుల ఆత్మలకు శాంతి కలుగాలని భగవంతున్ని ప్రార్థించారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. భారతమాతకు జై అంటు నినాదాలు చేశారు. జమ్ముకాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాదాన్ని భారత్ ప్రధాని నరేంద్రమోడీ చూస్తు ఊరుకోరని గుర్తు చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంబియెన్స్ ఫోర్డ్ కాలనీ వాసులు పాల్గొన్నారు. కార్యక్రమానికి సామాజిక కార్యకర్త, సీనియర్ పాత్రికేయులు మ్యాడం మధుసూదన్ నాయకత్వం వహించారు.

# రైతుల ప్రయోజన కోసమే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తెచ్చింది: ఎమ్మెల్యే జిఎంఆర్

## ధరణి అంటేనే దరిద్రం

కొత్తకోట, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం) ధరణి అంటేనే దరిద్రం అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కొత్తకోట,మదనాపురం మండలాల రైతులు,ప్రజలకు బి. పి.ఆర్ గార్డెన్ లో గురువారం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి అంటేనే దరిద్రమని ధరణి వల్ల రైతులకు,కీడే ఎక్కువగా జరిగిందని కెసిఆర్ ధరణి తెచ్చి మన నెత్తిన రుద్ది యావత్ తెలంగాణ రాష్ట్రంలో కొన్ని కోట్ల మంది రైతుల లక్షల ఎకరాలు పొలాలను నిషేధిత జాబితాలో కి వెళితే రక్షించుకోలేని పరిస్థితి రైతులది,అని చెప్పారు. ధరణి చట్టం కేవలం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబానికి మాజీ మంత్రులకు ఉపయోగపడ్డది తప్ప సామాన్య రైతులకు ఏమాత్రం ఉపయోగం లేక నష్టమే మిగిల్చిందని చెప్పారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ కి చెందిన రైతులకు కొత్తకోట మండలంలో 5,768మంది రైతులకు 43 కోట్ల, 70,లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ జరిగిందని చెప్పారు. అలాగే మదనపురం మండలానికి చెందిన 2,999 మంది రైతులకు 22, కోట్ల 95,లక్షల రూపాయలు, రెండు మండలాల కలిసి 73,కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ జరిగిందని చెప్పారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

ప్రజాపాలనలో ప్రజలు మెచ్చే విధంగా ప్రజలకు నచ్చే భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని రైతులు,ప్రజలు,భూభారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, మదనపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కొత్తకోట తాసిల్దారు వెంకటేశ్వర్లు, మదనాపురం తాసిల్దార్ అబ్రహం,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు బోయేజ్,కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచుపల్లియాదవ్, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు, కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మిషేక్, లతీఫ్, సలీం ఖాన్, సుభాష్,మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## జై బాపు..జై భీమ్..జై సంవిధాన్‌తో ప్రజలకు కాంగ్రెస్ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలి

### ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

నార్సింగి,ఏప్రిల్24(ప్రభాత ఉదయం) జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ తో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రాముఖ్యతను తెలియజేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోనిహైదర్షాకోట్ నార్సింగి చౌరస్తాలో జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నార్సింగి చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు,స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,గండిపేట్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్,నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్,గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్,కౌన్సిలర్ లు,వార్డు మెంబర్ లు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పహల్గాంలో ఉగ్రదాడిపై ప్రతి ఒక్కరూ ఖండించాలి

### రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్

రాజేంద్రనగర్,ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం) అమాయక పౌరులపై ముష్కరులు దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని,ఈ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్ అన్నారు.పహల్గాంలో ఉగ్రదాడిపై ఆందోళన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డైరీ ఫార్మ్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.క్యాండిల్స్ వెలిగించి ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి నివాళిఅర్పించారు.జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కోరని బాల్ రాజ్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం పాకిస్తానీ ప్రవాదులకు సరైన గుణపాఠం చెప్పాలని నినాదాలు చేశారు.టూరిస్టులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య అని మండిపడ్డారు.ఇది దారుణమైన సంఘటనగా పేర్కొన్నారు.త్వరలో అమరనాథ్ యాత్ర ప్రారంభంకానున్న నేపథ్యంలో ఉగ్రవాదులు ప్రజలను భయకంపితులు చేయడానికే ఈ విధమైన దాడులకు తెగబడ్డారన్నారు.ఉగ్రవాదుల చర్య పిరికిపంద చర్య అని అన్నారు.భారత ప్రభుత్వం తప్పకుండా ఉగ్రవాదులపై ప్రతిదాడి చేసి తగిన బుద్ధి చెబుతుందని అన్నారు.హిందువులను టార్గెట్ చేసి దాడి చేయడాన్ని హిందూ సమాజం ముక్తకంఠంతో ఖండిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,పెండ్యాల శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ప్రదర్శన లో పాల్గొన్న పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, తదితరులు

## ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టులను బీజేపీ వదిలిపెట్టదు

### పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

బుద్వేల్, ఏప్రిలో 24(ప్రభాత ఉదయం): పాకిస్థాన్ టెర్రరిస్టులు చేసిన మారణకాండను కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ఊరికే వదిలిపెట్టదని, రాబోయే రోజులలో పాకిస్థాన్ ను చరిత్ర పుటల్లోంచి చెరిపివేస్తారని బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గౌడ్ అన్నారు. బీజేపీ అత్తాపూర్ డివిజన్ అధ్వర్యంలో గురువారం సాయంత్రం హైదర్ గూడ సర్దార్ వల్లబాయి పటేల్ చౌరస్తాలో ఉగ్రదాడిని నిరసిస్తు పాకిస్థాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గౌడ్ మాట్లాడుతూ, ఉగ్రమూక ల దాడిలో మరణించిన వారి కుటుంబాలకు దేవుని అదరణ ఉండాలని ప్రార్థించారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్, రంగారెడ్డి జిల్లా బీజేపీ నాయకులు బోనుపల్లి ప్రతాప్, వై.శ్రీధర్, ఎన్.మల్లారెడ్డి, ఎం.కొమురయ్య, పి.మల్లేశ్ యాదవ్, సులిగె వెంకటేశ్, కాడెం సుదాకర్ తో పాటు పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

వరంగల్, 24(ప్రభాత ఉదయం): ఓవైపు నక్స్లీ ఏరివేత కార్యక్రమంముమ్మరంగా సాగుతున్న వేళ..కొందరు లొంగుబాట పట్టారు. వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ..రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ- సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం. ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా సహకారం అందిస్తాం. జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

# రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టం: కలెక్టర్ సంతోష్




భూభారత్ చట్టం అవగాహన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం) భూమి వివాదాలను పరిష్కరించి, రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గురువారం మల్దకల్ మండలంలోని ఓ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం-2025 పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని భూభారతి చట్టంపై అందులోని అంశాలపై వివరిస్తూ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూ భారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ధరణీ స్థానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, మ్యాపింగ్, వారసత్వ భూములు, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదన్నారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి కోర్టులకు వెళ్లాల్సి ఉండేదని, ఈ చట్టం ద్వారా అలాంటి సమస్యలకు అప్పీల్ చేసుకుంటే కలెక్టర్ స్థాయిలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అవగాహన సదస్సుల అనంతరం అధికారులు గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. రైతులు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు, మల్దకల్ తహసీల్దార్ షాహీదబేగం, మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు బాంధవుడు మా కృష్ణన్న

### వరి కోతలు ప్రారంభించిన రైతులు

### గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చిత్రపటానికి వడ్ల ధాన్యంతో పూజలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం)యాసంగి కి సాగు నీరందక అన్నదాతలు ఆందోళనకు గురవుతున్న వేళ...రైతు బాంధవుడు కృష్ణన్న చొరవతో కాలువలోకి సాగు నీరు పారే...లి యాసంగి పంటలు పండి.. అధిక దిగుబడి రావడంతో అన్నదాతలు ఆనందంలో మునిగిపోతున్నారు. గురువారం కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో ర్యాలంపాడు 104 ప్యాకేజి ద్వారా వారబంధీ ద్వారా సాగు చేసిన వరి పంటలను వరి కోత మిషన్ ద్వారా కోతలు ప్రారంభించారు. ముందుగా రైతులు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చిత్రపటానికి వరి ధాన్యంతో పూజలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... ర్యాలంపాడు రిజర్వాయర్ 104 ప్యాకేజి ద్వారా కేటిదొడ్డి మండలం కొండాపురం, వెంకటాపురం, తదితర గ్రామాలలో యాసంగి పంటలకు సాగు నీరందక రైతాంగం అధికారులకు మొరపెట్టుకున్నారు. రైతులు పడుతున్న కష్టాలకు చలించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎండుతున్న పంటలకు సాగునీందేలా ఇరిగేషన్ అధికారులకు కోరడంతా యాసంగి పంటలకు సాగు నీరందించారు. పంటలు ఎండిపోకుండా సకాలంలో సాగునీరందించి అన్నదాతలకు అండగా గద్వాల ఎమ్మెల్యే నిలిచారన్నారు. నడిగడ్డలోని ప్రాజెక్టు,రిజర్వాయర్ ల ద్వారా ప్రతి ఎకరాకు సాగనీరందేలా నిరంతరం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. యాసంగి పంటల దిగుబడితో రైతన్న కళ్లలో ఆనందోత్సవాలు వ్యక్తమవుతున్నాయన్నారు. రైతలకు సాగు నీరందించిన గద్వాల ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపురం రైతులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలి

### అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ మేలమ్మ

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం) రాష్ట్రవ్యాప్తంగా ఐసిడిఎస్ లో పనిచేస్తున్నటువంటి అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు మినీ సెంటర్లకు మే నెలమొత్తం పూర్తి సెలవులు ఇవ్వాలని యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ మేలమ్మ కోరారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి జెసి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ మేలమ్మ మాట్లాడుతూ... ఎండాకాలం ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటికే సెలవులు ప్రకటించి ఉన్నారని కానీ అంగన్వాడి సెంటర్లకు మాత్రం ఇంకా సెలవులు ప్రకటించలేదని కానీ ఒక పూట బడి నడపాలని ప్రభుత్వం సర్కులర్ జారీ చేసిందని దీని యూనియన్ గా స్వాగతిస్తూనే మే నెల మొత్తము ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల పిల్లలు సెంటర్ కి వచ్చే పరిస్థితి లేదని దీని దృష్టిలో ఉంచుకొని గతంలో మంత్రిగారు కూడా ఖచ్చితంగా ప్రభుత్వం తరఫున మే నెల మొత్తం సెలవులు ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ ప్రభుత్వం మే నెల మొత్తం అంగన్వాడి సెంటర్లకు సెలవులు ప్రకటించాలని పక్క రాష్ట్ర%శీ% కర్ణాటకలో ఇప్పటికే ఒక నెల సెలవులు ప్రకటించి జీవో రూపంగా ఇచ్చారని కాబట్టి తెలంగాణ ప్రభుత్వం కూడా తక్షణమే మే నెల మొత్తము సెలవులు ఇచ్చే విధంగా జీవో సర్కులర్ జారీ చేయాలని ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు సీతమ్మ ఈశ్వరి బియ్యమ్మ రాధా నర్మద ఫరీదా బేగం సుశీల కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు



ఇంటర్ లో ప్రతిభ చాటిన విద్యార్థిని సన్మానిస్తున్న ఎస్ఐ కె.టి మల్లేష్

## విద్యార్థిని అభినందించిన ఎస్ఐ కె.టి మల్లేష్

గట్టు, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం)ఇటీవల వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో గట్టు మండలానికి చెందిన లావణ్య బైపీసీలో (439/440 )రాష్ట్ర స్థాయిలో మొదటిర్యాంకు సాధించింది. గట్టు మండలం రాయపురం గ్రామానికి చెందిన బోయనర్సమ్మ లక్మణ దంపతుల కూతురు లావణ్య బాలనగర్ గురుకుల కాలేజ్ లో మొదటి సంవత్సరం బైపీసి చదువుతోంది. ర్యాష్ట స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థినితో పాటు తల్లిదండ్రులను గురువారం గట్టు ఎస్ఐ కె.టి మల్లేష్ శాలువాతో సన్మానించి అభినందించారు. విద్యార్థికి చదువు ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అక్షరాస్యత లో వెనుకబడిన గట్టు మండలానికి చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లలను చదివిస్తే అక్షరాస్యతతో పాటు ఉన్నత శిఖరాలకు ఎదిగి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకవచ్చిన వారిగా నిలుస్తారని సూచించారు. మొదటి ర్యాంకు సాధించిన లావణ్య ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమములో గట్టు కానిస్టేబుల్స్ బుడ్డన్న, భీమేష్ మాజి యం.పి.టి.సి రంగ స్వామి, వెంకటేష్, కర్రెప్ప, తాయప్ప, పాగుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

### దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నాలకు బోనస్ ఇస్తున్న మొట్ట మొదటి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం



వరంగల్, ఏప్రిల్ 24 ( ప్రభాత ఉదయం బ్యూరో): రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు తెలిపారు. వరంగల్ జిల్లాఖిల్లావరంగల్ పాక్స్ వారి ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు అతి ముఖ్యమైన పథకాల ద్వారా రైతులకు, పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి మద్దతు ధరతో పాటు క్వింటాకు 500బోనస్, రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు అని అన్నారు. 25లక్షల మంది రైతులకు ఒక ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంట్, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. తేమ 17శాతం ఉండాలని, బస్తా 41కేజీలు మాత్రమే తూకం వేయాలని ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారుల వద్దకు వెళ్లి నష్టపోవద్దని సూచించారు. ఇంత గొప్ప ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై మీ అందరి ఆశీస్సులు, దీవెనలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ ఛైర్మెన్ కేడల జనార్ధన్, కార్పొరేటర్లు అరుణ - విక్టర్, జలగం అనిత - రంజిత్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం



### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### 5 కోట్లతో అభివృద్ధి పనులు

### సోమిరెడ్డి కు సెంట్రల్ లైటింగ్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

వరంగల్ ,ఏప్రిల్ 24 ( ప్రభాత ఉదయం బ్యూరో): వరంగల్ నగరం కాజీపేట చౌరస్తా నుండి సోమిడి రోడ్ సెంటర్ లైటింగ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి శంకుస్థాపన చేశారు. కాజీపేట చౌరస్తా నుండి సోమిరెడ్డి రోడ్ వరకు ఐదు కోట్లలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు అందులో భాగంగా 2.5 కోట్ల పని పూర్తయిందని మిగతా రెండు రూపాయలు ఐదు కోట్లు పనులు జరుగుతున్నాయని త్వరలో పూర్తి కావడం జరుగుతుందనితెలిపారు. గురువారం 10 లక్షల తో తోమిడి రోడ్డు సెంట్రల్ లైటింగ్ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాజీపేట అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో కూడా ఛైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, 62 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, మహమ్మద్ అంకుష్, రమాకాంత్ రెడ్డి , మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమార్, ఆరూరి సాంబయ్య ,సిరిల్ లారెన్స్, మాచర్ల జయకర్, పాక ఓం ప్రకాష్ ,పాక శ్రీనివాస్, విజయ్, పోగుల శ్రీనివాస్, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నీలక్క, ఆంజనేయులు, అజ్గర్, సంతోష్, శివరాం, భైరబోయిన అశోక్, రమేష్ రాము ,కర్ణాకర్, రాజేష్, జక్కుల నవీన్, ఖైత రాజు, బబ్లు, రాంకీ ,సుధీర్ , పాక భాస్కర్, రజియా, సరోజన ,సుంచు ప్రవీణ్,ఎలక్ట్రికల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ సోదరులు పాల్గొన్నారు.



## విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వ విద్యాలయాల్లో ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం గద్వాల పీజీ సెంటర్ అడ్మినిస్ట్రేషన్ భవనం ముందు కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1,270 మంది ఒప్పంద అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని అధ్యాపకులు డిమాండ్ చేసారు. వీరి నిరసన కార్యక్రమానికి విద్యార్థులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ కె. మహేందర్, డా . గోపినాథ్ రాథోడ్ , వంగూరు గణేష్, విద్యార్థి సంఘాల నాయకులు భాస్కర్, నవీన్ కుమార్ , శ్రీను నాయక్, కోటి, బలి చక్రవర్తి, మమత, స్పందన , శ్యామల, నిఖిత, మైథిలి, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా పర్యటన

### పామాయిలు తోట ల ను వ్యవసాయ శాస్త్ర వేత్తలతో కలసి

### ఆయిల్ పామ్ తోటల రైతులకు ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి పలు సూచనలు

వరంగల్ ,ఏప్రిల్ 24 (ప్రభాత ఉదయం బ్యూరో): భద్రాద్రి కొత్తగూడె జిల్లాలోని అశ్వరావుపేట మండలం వాగు వడ్డే గూడెం,గంగారం గ్రామాలలోని పలువురు రైతులు సాగు చేస్తున్న పామయిల్ తోటలను గురువారం తెలంగాణా ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి సందర్శించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలుతో కలసి ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి రైతుల సమక్షంలో పామాయిలు తోటలను పరిశీలన చేసి సాగు లో వచ్చే సమస్యలు, చీడ వంటి ఇతర సమస్యలకు శాస్త్ర వేత్తలతో కలసి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమం లో ఆయిల్ ఫెడ్ సింబంది డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోట పట్టణ కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అదర్స్ సురభి

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

కొత్తకోట, ఏప్రిల్ 24(ప్రభాత ఉదయం)ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.గురువారం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఏ.ఎన్.సి రిజిస్టరు, ఈ.డి.డి, మందుల స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ప్రస్తుతం ఉన్న మందులు, వాటి తుది గడువు తదితర అంశాలను పరిశీలించారు. గర్భిణుల ఏ.ఎన్.సి సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ రక్త హీనత లేకుండా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608